నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

కలెక్టర్‌కు పండ్లు తినిపిస్తున్న ముస్లింలు

పెద్దపల్లి, మార్చి22: నిబంధనల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. ల్లి అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం జగిత్యాల, మం చిర్యాల జిల్లాల అదనపు కలెక్టర్లు దివాకర్, బీ రాహుల్, పెద్దపల్లి ఏఆర్ వోలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రూపొందించుకున్న ప్రణాళికను ఈ సందర్భంగా ఏఆర్‌వోలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ శాతం పెంచేలా ఓటరు అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక కార్యాచరణతో చేపట్టాలని సూచించారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఇతర బృందాలకు శిక్షణ అందించాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో బ్యాంకర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి అనుమానాస్పద లావాదేవీల వివరాలు ఎప్పటికప్పుడు అధికారులకు అందించేలా చూడాలన్నారు. ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో చేప ట్టాలని సూచించారు. మంచిర్యాల, చెన్నూర్, మంథని, పెద్దపల్లి ఆర్డీవో లు, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, కలెక్టరే ట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు పటిష్ట కార్యాచరణ

వేసవిలో తాగునీటి సరఫరాకు పటిష్ట కార్యచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో తాగునీటి సరఫరాపై కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ, మండల, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా పకడ్బందీగా చేయాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలోపర్యటించి వాస్తవిక నివేదికను మంగళవారం సాయంత్రంలోగా అందించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా కోసం స్థానిక సంస్థలుఅందుబాటులో ఉన్న నిధులనువినియోగించుకోవాలని సూ చించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలో ప్రతి వార్డుకో ప్రత్యేక అధికారిని కేటాయిస్తూ నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

కలెక్టరేట్‌లో ఇఫ్తార్

తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కల్యాణ మండపంలో సాయంత్రం దావత్-ఎ-ఇఫ్తార్ ఏర్పాటు చేయగా కలెక్టర్ ముజా మ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజాన్ మాసం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో అధికారులు రవూఫ్ ఖాన్, మహమ్మద్ మేరాజ్ మహ మూద్, డాక్టర్ పీఎం షేక్, వివిధ సంఘాల బాధ్యులు బొంకూరి శంకర్, రవీందర్, అఫ్జల్ మొహిఉద్దిన్, అబ్దుల్ ఖాదర్, ఎండీ వజహత్ అలీ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా కాసం వరలక్ష్మి, W/o. కృష్ణమూర్తి, R/o. రేగడి మద్దికుంట, మం॥ సుల్తానాబాద్, జిల్లా పెద్దపల్లి గారు పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంటలోని 256.66 చ.గ.లలో నిర్మితమైన బెంగ్లూరు టైల్స్ ఇల్లు నెం. 8-86 గల దానిలోని నేలమట్టం చేసిన అందులో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తము నా క్లయింటు "RBL BANK LTD" కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ కాసం వరలక్ష్మి గారు పై ఇంటిని కాసం కృష్ణమూర్తి S/o. రాజమీరు, R/o. రేగడి మద్దికుంట, మం॥ సుల్తానాబాద్, జిల్లా; పెద్దపల్లి గారి నుండి రిజిష్టర్డ్ గిఫ్టుడీడ్ నెం. 785/2023 ద్వారా పొందినారు. పై ఇంటికి హద్దులు: తూర్పు: 15 ఫీట్ల రోడ్డు, పడమర: M. లింగమూర్తి గారి ఇల్లు, ఉత్తరం: సకినం పవన్ గారి ఇల్లు, దక్షిణం: నోముల రాజిరెడ్డి గారి ఇల్లు. కావున పై లోను వ్యవహారమునకు సంబంధించి ఎవరికైనా ఆభ్యంతరాలు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో తెలుపగలరు, లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో "RBL BANK LTD", కరీంనగర్ బ్రాంచ్‌వారు ప్రాసీడు కాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా మా క్లైంట్ అయిన శ్రీ తిప్పని మధుకర్, తండ్రి పేరు: రాయమల్లు, వయస్సు: 36 సం॥లు, నివాసం: ఇంటి నం: 4-98, నాయక్ పల్లి, కనగర్తి గ్రామం, పెద్దపల్లి మండలము & జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అను వారు శ్రీ తాళ్లూరి సత్యనారాయణ, తండ్రి పేరు: కీ.శే. వెంకట నర్సయ్య, నివాసం: అప్పన్నపేట్ గ్రామం, పెద్దపల్లి మండలము & జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అను వారికి వీరి తల్లిదండ్రుల నుండి వారసత్వముగా సంక్రమించిన ఈ క్రింద షెడ్యూల్లో పేర్కొనబడిన ఆస్తిని కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందం కుదుర్చుకొని కొంత డబ్బు బయనాగా చెల్లించినారు. వీరి సోదరుడు అయిన శ్రీ తాళ్లూరి శ్రీధర్ గారు నుండి హక్కు విడుదల దస్తావేజు నం: 1190/2024, SRO Peddapalli, తేది: 20-03-2024 ద్వారా సంపూర్ణ హక్కులు/యాజమాన్య హక్కులు కలిగి వున్నారు.

: షెడ్యూల్ ఆస్తి వివరములు :

అప్పన్నపేట్ గ్రామ రెవిన్యూ శివారు యందలి సర్వే నం. 774, లోని ప్లాటు నం. 217 (Part) మరియు 243 (Part), RCC House bearing No. 1-145/10, విస్తీర్ణము: 159.98 Sq.yds, ఇట్టి ఆస్తి/ప్లాట్‌కు హద్దులు: ఉత్తరము: ప్లాటు నం. 218 మరియు 242, దక్షణము: నం. 216 మరియు 244, తూర్పు: 33' ఫీట్ల జి.పి. రోడ్ మరియు చిలుకూరి రాజయ్య ప్లాటు నం. 243 (Part), పడమర: చంద్ర మోహన్ ప్లాటు నం. 217 (Part)

కావున ఇట్టి విక్రయ ఒప్పందం పైన ఎవరికైనా హక్కులు గాని, అభ్యంతరములు గాని వున్న యెడల సంబంధిత పత్రములతో/ ఆధారములతో ఈ క్రింద చిరునామాలో గల వారికి (07) రోజులలో సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లైంట్ మిగితా విక్రయ డబ్బులు చెల్లించి తన పేరున రిజిస్ట్రేషన్ చేయుటకోగలరు, గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు చెల్లనేరవు.

Date: 23-03-2024 Place: Peddapalli

ఇట్లు: Sd/- **అమిరిశెట్టి కృష్ణ,** న్యాయవాది
ఇ.నెం. 4-3-213/B/1, పెద్దపల్లి పట్టణము మరియు జిల్లా.
Cell: 98851 28854, 98493 76681.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, **SOMA TRIVENI** (Old Name), **W/o. Late. KONDLA RAMESH,** R/o. H.No. 2-2-47, Main Road, Jammikunta, Karimnagar Dist., T.S.- 505122, have Changed My Name as **KONDLA THRIVENI** (New Name).
NTW-0366

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

జూలపల్లి : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

ఓదెల, మార్చి 22: అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై అనేక అబద్ధాలను ప్రచారం చేసి గద్దెనెక్కి మోసగించిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఓదెలలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోగించిందని విమర్శించారు. రైతు బంధు డబ్బులు పడలేదని, రుణ మాఫీ చేయలేదని, కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇవ్వడం లేదని, పంటలకు సాగు నీరు అందడం లేదని, కరెంట్ సక్రమంగా ఉండడం లేదని ధ్వజమెత్తారు. ఇలా అనేక రకాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతూ కాంగ్రెస్‌కు ఎందుకు ఓట్లు వేశామా అని మదనపడుతున్నట్లు పేర్కొన్నారు. సీఎంగా కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు వివరించారు. గతంలో ఇదే మార్చిలో చెరువులు, బావులు నీళ్లతో నిండుగా ఉంటే ఇప్పుడేమో ఎండిపోయి కన్పిస్తున్నాయన్నారు. కార్యకర్తలు అధైర్య పడవద్దని, వచ్చే రోజుల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. అందరం కలిసి కష్టపడితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దేనన్నారు. తాను గెలిస్తే ఇసుక క్వారీలను బంద్ చేయిస్తానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే ఎందుకు బంద్ చేయించలేదో ప్రజలకు తెలుపాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపీగా బీఆర్ఎస్ గెలిస్తేనే మన సమస్యలు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీపీ కునారపు రేణుకాదేవి, జడ్పీటీసీ గంట రాములు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు ఆళ్ల రాజిరెడ్డి, వైస్ఎంపీపీ జీల తిరుపతి, బీఆర్ఎస్‌వై అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్, మండలంలోని కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఎలిగేడు, మార్చి 22: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే కల్లబొల్లి మాటలకు వచ్చే ఎన్నికల్లో తిరిగి మోసపోకుండా ఉండాలన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో దాసరి ఉష, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, తానిపర్తి మోహన్‌రావు, విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మాడ కొండాల్‌రెడ్డి, గోపు విజేందర్‌రెడ్డి, రాచర్ల కొండయ్య రాజా, పెద్దోల్ల అయిలయ్య, తంగెళ్ల స్వప్న-కుమార్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

జూలపల్లి, మార్చి 22 : అబద్ధాల పునాదులపై పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి కార్యకర్త ఎండగట్టాలని జడ్పీ చైర్‌పర్సన్ పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వంద రోజుల్లో హామీలు నెరవేర్చుతామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దన్నారు. ఇక్కడ జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ఎంపీటీసీలు తమ్మడవేని మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కరెడ్డి, వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచులు మేచినేని సంతోశ్‌రావు, బంటు ఎల్లయ్య, మాంకాలి తిరుపతి, ఈర్ల మల్లేశం, సొల్లు శ్యామ్, కొత్త రవీందర్, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, పెంట రాజేశ్, దాసరి ఉష, శాతళ్ల కాంతయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 22: సప్తగిరి కాలనీలోని మహాత్మా జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ ఎన్విర్వాల్‌మెంట్ ఇంజినీర్ మధుకర్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

అవగాహన ర్యాలీ

ధర్మారం,మార్చి22: మండల కేంద్రంలో రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ టీ సత్యనారాయణ, తహసీల్దార్ రజిత ఈ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు,యువతీ,యువకులు పాల్గొన్నారు.

జ్యోతినగర్, మార్చి 22: నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సంకల్ప యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్టీపీసీ లోని ట్రినిటీ డిగ్రీ కళాశాలలో ఓటరు చైతన్య అవగాహన సదస్సు నిర్వహించారు. మహర్షి డిగ్రీ కళాశాల పూర్వ ప్రధానచార్యులు అందె సదానందం ఓటు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం భగత్‌సింగ్, సుఖ్‌దేవ్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షుడు కే యాదవరాజు, సామాజిక వేత్త దేవి లక్ష్మీనర్సయ్య, జేసీఐ మెంబర్ ఎండీ తాజుద్దీన్, ఎన్ఎస్ఎస్ అధికారి కే సాయి శ్రీ, విద్యార్థులు ఉన్నారు.

ఎండుతున్న మక్క..ట్యాంకర్ నీరే దిక్కు

మక్కపంటకు ట్యాంకర్‌తో నీరు పెడుతున్న రైతు అనంతరెడ్డి

కాల్వశ్రీరాంపూర్, మార్చి 22: బావులు ఎండడం..భూగర్భజలాలు అడుగంటడంతో పంటలను కాపాడేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఊషన్నపల్లెకు చెందిన చందిన ముస్కు అనంతరెడ్డి ఎకరం భూమిలో మక్కజొన్న సాగు చేశాడు. వ్యవసాయ బావి ఎండిపోవడంతో కంకి విడిచే దశలో నీరందక మక్క చేను వడలిపోయింది. దీంతో అనంతరెడ్డి ట్యాంకర్ ద్వారా నీరం దిస్తూ అరిగోసపడుతున్నాడు. వారానికోసారి రూ. 4 వేలు వెచ్చించి ట్యాంకర్ ద్వారా నీళ్లు పెడుతున్నామని చెప్పాడు. అయినా పంట చేతికందడం కష్టమేనని, పెట్టిన పెట్టుబడి కూడా రాదేమోనని ఆవేదన వ్యక్తం చేశాడు.

కవాతులో పాల్గొన్న సీపీ ఎం శ్రీనివాస్, డీసీపీ, ఏసీపీ, సిబ్బంది

ఖనిలో సీఆర్పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 22: ప్రజలు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకు గోదావరిఖనిలో సీఆర్పీఎఫ్ బలగాలతో రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయందోళనలు దరి చేరకుండా స్థానిక పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిట్లు తెలిపారు. ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా వినియోగించుకోవాలన్నారు. పెద్దపల్లి డీసీపీ చేతన, అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, గోదావరిఖని వన్, టూటౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, లింగమూర్తి, రవీందర్, ట్రాఫిక్ సీఐ రాజేంద్రప్రసాద్, ఎస్ ఐలు, కేంద్ర బలగాల సిబ్బంది ఉన్నారు.

గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కోల్‌సిటీ : పోషక పదార్థాలతో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పెద్దపల్లి, మార్చి22: గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సామూహిక సీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో ఆనందంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వైద్యుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పీ కృపా బాయి, పీడీపీవో . కవిత, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పోషణ్ అభియాన్

కోల్‌సిటీ, మార్చి 22: రామగుండం నగర పాలక సంస్థ 33వ డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కాలనీ మహిళలను ఆకట్టుకున్నది. గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యం కోసం పాటించాల్సిన ఆహార నియమాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు కేంద్రంలో వివిధ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు, చిరు ధాన్యాలు, ఆకుకూరలను ప్రదర్శనంగా ఉంచి మహిళలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శిరిన్, టీచర్లు ఎం.నిర్మల, శోభారాణి, సుజాత, శ్రీలత, అరుణ, హెల్పర్ ఎం.తిరుమల పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

భూమిపూజ

గోదావరిఖని, మార్చి 22: ఎల్ఐసీ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ ఎం జగన్నాథ్, జోనల్ మేనేజర్ కే శ్యాంసుందర్, చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస రావు, కరీంనగర్ సీనియర్ డీఎం ప్రసాదరావు, ఉన్నతాధికారులు నందిగం శ్రీనివాస రావు, నాగేంద్రకుమార్, ఏజెంట్ల సంఘం నాయకులు, సిబ్బంది వికాస అధికారులు పాల్గొన్నారు. అనంతరం 300 మంది ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు.

పీజీ కళాశాల విద్యార్థులకు బహుమతులు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 22: శాతవాహన యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ గురు వారం నిర్వహించి శాతవాహన ఆరోహణ-24 కార్యక్రమంలో గోదావరిఖని పీజీ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు బహుమతులు సాధించారు. బిజినెస్ విభాగంలో అక్షిత, నితీష్, సోఫియా, ఎలక్యూషన్ విభాగంలో రంగు నితీశ్, రోల్‌ప్లేలో మధుతేజ్,గ్రూప్ డ్యాన్స్ విభాగంలో నదియా, నికిత, సారిక, రమ్య, అనూష, శ్వేత, శాతవాహన యోధ యంగ్ మేనేజర్ అవార్డును ఎంబీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థిని సోఫీయా గెలుచుకున్నారు. విజేతలకు ఎస్‌యూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ బహుమతులు అందజేశారు. విద్యార్థులను పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాకాంత్, అధ్యాపకులు డాక్టర్ సురేశ్‌కుమార్, డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, సావిత్రి, సల్మా అజీజ్, రమేశ్, అజయ్, యాదయ్య అభినందించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

కమాన్‌పూర్, మార్చి 22: గుండారం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కాశెట్టి వెంకటేశ్ (45) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గురువారం గుండారం గ్రామంలోని తన అమ్మమ్మ ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మృతి చెందాడు. సోదరుడు సతీశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఓసీపీ-3 స్టోర్స్‌లో జీఎం పర్యటన

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 22 : ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో కార్పొరేట్ స్టోర్స్ జీఎం మాచర్ల పర్యటించారు. ఏరియా ఇంజనీర్ నర్సింహరావు స్టోర్స్ డీజీఎం రామకృష్ణతో కలిసి ఓసీపీ-3 ప్రాజెక్టులోని స్టోర్స్‌లో పర్యటించి స్టోర్స్‌లోని విడి భాగాల రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టోర్స్‌లో పేరుకపోయిన స్క్రాప్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఆర్జీ-1 సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శాలివాహన జయంతి

సుల్తానాబాద్, మార్చి 22 : సుల్తానాబాద్‌లో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శాలివాహన జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు నల్లవెల్లి ప్రభాకర్, టీకే రమేశ్ , టీకే సత్యనారాయణ, నాంపెల్లి రవీందర్, విజ్జగిరి తిరుపతి, సతీష్, సంజీవ్, వెంకటేశ్, తదితరులున్నారు.

కాకా కుటుంబం చేసిందేమీ లేదు : గోమాస

గోదావరిఖని, మార్చి 22: పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గానికి స్థానికేతరులుగా వచ్చిన కాకా కుటుంబం ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని, వారు మాత్రం లక్షల కోట్లు సంపాదించుకున్నారని పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. పెద్దపల్లి ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఏళ్ల పాటు పని చేసిన వెంకటస్వామి, ఐదేళ్లు ఎంపీగా ఉన్న వివేక్, ఎమ్మెల్యేగా, మంత్రిగా వినోద్ ఈ ప్రాంతంలో చేసిందేమీ లేదన్నారు. బీజేపీలో తాను టికెట్ తెచ్చుకుంటే, గోమాస శ్రీనివాస్‌కు టికెట్ ఇప్పిచ్చినట్లు వివేక్ తప్పుడు కూతలు కూస్తున్నాడని, మానుకోవాలని ఆయన సూచించారు. కేవలం 70వేల ఓట్లు కలిగి ఉన్న మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీకి కాంగ్రెస్ పార్టీ ఎందుకు టికెట్ ఇచ్చిందని ప్రశ్నించారు. పార్లమెంట్ నియోజక వర్గంలోని ప్రజలు మరోసారి మోసపోకుండా కుటుంబ పాలనకు చరమగీతం పాడుతూ వివేక్ కుమారుడిని ఓడించాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, బల్మూరి వనిత, కందుల సంధ్యారాణి,సోమారపు లావణ్య ఉన్నారు.

దుర్గాదేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

పూజల్లో పాల్గొన్న అధికారులు

గోదావరిఖని, మార్చి 22: సింగరేణి ఆర్జీ-1 ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ న్యూ ఫిల్టర్ వద్ద నూతనంగా నిర్మించిన దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం ఉదయం దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, రాంభట్ల కార్తీక్ శర్మ అమ్మవారి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేశారు. కార్యక్రమంలో నాగేశ్వర రావు, వర ప్రసాద్, వసంత కుమార్, యుగంధర్ రెడ్డి, పెద్దపల్లి శ్రీనివాస్, మల్లయ్య, భాస్కర్, సమ్మయ్య, బుచ్చిరెడ్డి, సంపద కుమార్, సతీశ్, సుధాకర్ రాజలింగం, వీరస్వామి, దాసరి శ్రీనివాస్, శివుడు, భక్తులు పాల్గొన్నారు.

మాదిగలను విస్మర